# అరాచకీయం

రామసూరి



అనగా అనగా అందాల తోట.

ఆ తోటలో చెట్లు నియోజక వర్గాలు కోలాహలంగా ఉన్నాయి. రంగు రంగుల పక్షుల వివాదాలతో దిక్కులు ప్రతిధ్వనిస్తున్నాయి.

గూటి గూటికీ వెళ్ళి మరీ ఓట్లు అడుగుతున్నాయి పక్షులు.

తుమ్మెదలు తేనెలు తాగేసి రొద పెడుతున్నాయి గ్రామఫోను రికార్డుల్లా: నవ మయూరాలు పురివిప్పి మరీ రికార్డింగు డాన్సులు చేస్తున్నాయి.

తోటంతా సందడిగా ఉంది.

చిగుళ్ళు తొడిగిన మావి రెమ్మలు ఆశ్చర్యంగా గాలికి ఊగుతున్నాయి. ఊహ తెలియని మల్లెతీగెలు ఆనందంగా తలలూపుతున్నాయి.

కాకి, చిలక ఎన్నికల్లో నిలబడ్డాయి.

తోట ఆనందంగా రాజకీయం 'పాట' పాడుతోంది–

కాకులూ, చిలకలూ 'సెపరేట్' గా సుప్రసిద్ధ కళాకారిణి కోకిల గారి దగ్గరికి వెళ్ళి తమ తమ పార్టీల తరపున పాటలు పాడి ప్రచారం చెయ్యాలని మనవి చేసినై.

కళా హృదయం కలిగిన కోకిల అలాంటివి







277 F-122 TEL

# అ రా చ కీ యం

తన కిష్టం లేదంది. దయచేసి రాజకీయాం లోకి లాగద్దని బతిమలాడింది.

కాకుల రొదలో
చిలకల కిలకిలలో
కానేపు,

మూగవోయింది కోకిల. ఇరువక్షాం వారూ బెదిరించారు.

మనలో మనకి పార్టీలు వద్దన్న కోకిల ఆలోచన కాకి గోలలో కలిసిపోయింది.

చిలక ముక్కు ఎర్రగా చూపింది.
కాకి ముక్కు కర్కశంగా చూసింది.
చివరకి, కాకి చిరునవ్వు నవ్వి కోకిలని దగ్గరికి పిలిచింది.
మన రంగు ఒకటే అంది.
మన కులం ఒకటే అంది.
పైగా మీ కోకిలలని పొదిగి ఎగిరేలా చేసి ప్రసిద్ధ కళాకారిణులుగా తీర్చి దిద్దింది మా 'కాకులే' అని బెదిరించి తీయగా నవ్వింది.

*　　*　　*

'కోకిల' కాకుల పక్షాన పాటలు పాడుతోంది. పాడిపాడి అలిసి పోయింది.

'కుహూ కుహూ' రాగాలాపనతో ఆమనికి స్వాగత గీతం పాడే కోయిల—

చిలమావి తోటల తన పాటల వెన్నెల తేటలతో హాయిని పంచిన తీయని గాయని కోయిల —

ఎదలోయలని ఊయలలూపిన వసంత కోయిల—

తన గొంతులో మార్పు గమనించింది.
మతి తప్పిన కాకుల రొదలో
శృతి తప్పిన కోకిల ఎదలో
బాధ ధ్వనించింది.
ఆ బాధలో గట్టిగా అరుద్దామనుకుంది.
గొంతు 'కాకి గొంతు'లా మారింది.

కళాంకితమైన కోయిల రాజకీయ కళంకితమై 'కావ్'...'కావ్'... 'కావ్' మని రోదిస్తోంది—

స్వార్థ రాజకీయాల ఎడారిలో కోయిల.

## అంకితం

[ "సీతక్క" కి